RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 157 బుధవారం ఏప్రిల్ 2 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# సన్న బియ్యం పథకం ప్రారంభించిన

# నూకల సందీప్ రెడ్డి

-రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని నేరేడుచర్ల మండల కేంద్రంలో ప్రారంభించారు

-ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

-నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేల ప్రభుత్వం చర్యలు తీసుకుంది

-ప్రతి కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం







మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల :కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరేడుచర్ల టౌన్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని నేరేడ్చుర్ల మండల కేంద్రంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రజాపాలన పేదలకు అండగా ఈ పథకం పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా అందించాలన్న గొప్ప ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వంది పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో ఈరోజు నేను నేరేడ్చెర్ల మండల కేంద్రంలో సన్నబియా పథకం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది చరిత్రలో ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఈ పథకం లేదు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అన్ని వర్గాల వారికి సమన్యాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ మాజీ కౌన్సిలర్ నూకల సుగుణమ్మ, ఎమ్మార్వో,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు